

ప్రజాస్వామ్యంలో మనకు ఉన్న ఏకైక ఆయుధం ఒక్క ఓటు మాత్రమే...
- డా. బి.ఆర్ అంబేద్కర్


# జనస్వరం

అక్షరమే ఆయుధం

www. Janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.



సంపుటి : 01 సంచిక : 48 ఎడిటర్ : నరేష్ సాకే ఈ - వారసంచిక ( 26-06-2021 ) పేజీలు : 4

/ janaswaramNEWS / 9642067900


## రైతులను వైసీపీ ప్రభుత్వం నిలువునా ముంచేస్తోంది...

### – శ్రీ నాదెండ్ల మనోహర్ గారు



న్యూస్ ( జనస్వరం ) : అందరికీ అన్నం పెట్టే రైతన్న కంట కన్నీరు పెట్టిస్తోంది వైసీపీ ప్రభుత్వం. ఈ ప్రభుత్వం పాలనలోకి వచ్చిన తొలి రోజు నుంచీ రైతులకు ఏనాడూ సకాలంలో ధాన్యం కొనుగోలు సొమ్ములు చెల్లించలేదు. ఈ దఫా కూడా రబీ ధాన్యం రైతుల నుంచి తీసుకొని డబ్బులు చెల్లించకుండా ముంచేస్తోంది. రబీ ధాన్యానికి సంబంధించి రైతులకు ఇంకా రూ.4 వేల కోట్లు మేర ప్రభుత్వం బకాయిపడి ఉంది. ఆ సొమ్ములు ఎప్పుడు ఇస్తారో తెలియని పరిస్థితి నెలకొని ఉంది. ఉభయ గోదావరి జిల్లాల్లోనే సుమారు రూ.1800 కోట్ల మేర ధాన్యం డబ్బులు రైతాంగానికి చెల్లించాల్సి ఉండగా అధికారులు ఏ సమాధానమూ చెప్పడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా 45 లక్షల మెట్రిక్ టన్నులు కొంటామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం- ఇప్పటి వరకూ 2.48 లక్షల మంది రైతుల నుంచి కొన్నది 28 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. వీటికి కూడా సకాలంలో డబ్బులు ఇవ్వకుండా నిండా ముంచేసింది. తమకు ప్రభుత్వం నుంచి రావాల్సిన సొమ్ములను అడుగుతుంటే ప్రజా ప్రతినిధులు ముఖం చాటేస్తున్నారు. బకాయిలు ఎందుకు ఇవ్వడం లేదు అని వ్యవసాయ శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రులను అడిగితే కేంద్రం నుంచి రూ.3వేల కోట్లు రావాలి అని దాటవేత ధోరణిలో మాట్లాడుతున్నారు. కేంద్రం నుంచి ఆ నిధులు విడుదల కాకపోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక లేకుండా వ్యవహరించడమే కారణం. ముందుగానే ఆ నిధులను పొంది ఇతర కార్యక్రమాలకు మళ్లించారు. అడ్వాన్స్ రూపంలో తీసుకున్న ఆ నిధులను ఎటు మళ్లించారో రైతులకు వివరణ ఇవ్వాలి. వైసీపీ ప్రభుత్వం పాలనలోకి వచ్చిన తొలి యేడాది కూడా ఇదే విధంగా రైతులకు ధాన్యం డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందిపెడితే మా పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు తూర్పుగోదావరి జిల్లా మండపేట ప్రాంతంలో పర్యటించి రైతుల వేదన విని చలించిపోయారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శ్రీ పవన్ కల్యాణ్ గారు కాకినాడలో రైతు సౌభాగ్య దీక్ష చేశాకనే ప్రభుత్వం బకాయిలు చెల్లించింది. ప్రభుత్వం ఈసారి కూడా రైతులను నిర్లక్ష్యం చేస్తోంది. ఇదే ధోరణితో బకాయిలు చెల్లించని పక్షంలో జనసేన పార్టీ కార్యాచరణ ప్రకటిస్తుంది.

ఎన్నికల సమయంలో ధాన్యం కొన్న మూడు రోజుల్లో రైతుల ఖాతాల్లోకి డబ్బులు వేసేస్తామని హామీలు ఇచ్చిన వైసీపీ ఇప్పుడు మాట మార్చేసింది. సంబంధిత మంత్రి మాత్రం మూడు వారాల్లో ఇస్తామని చెప్పారు. ( మిగతా 3 లో )

## ఇంటి పన్ను పెంపును తీవ్రంగా వ్యతిరేకిస్తూ GVMC వద్ద నిరసన తెలియజేసిన విశాఖపట్నం జనసేనపార్టీ కార్పొరేటర్లు



విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖ మహా నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో ఆస్థి పన్ను, ఇంటి పన్ను పెంపుపై ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేసిన జనసేన కార్పొరేటర్లు. అక్రమంగా పెంచిన ఇంటి పన్ను విధానాన్ని వ్యతిరేకిస్తూ GVMC కౌన్సిల్ మీటింగ్ లో మేయర్ కు జనసేన గళాన్ని వినిపించిన జనసేన కార్పొరేటర్లు శ్రీమతి భీశెట్టి వసంతలక్ష్మి గారు, శ్రీ దల్లి గోవింద్ రెడ్డి గారు, శ్రీ వెంకట నారాయణ మూర్తి యాదవ్ గారు మేయర్ పోడియంను చుట్టుముట్టడంతో సీటులో నుంచి లేచి వెళ్లిపోయిన మేయర్ గారు. వారు మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బంది పడుతుంటే దానికి తోడు రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను, ఇంటి పన్ను, చెత్తపన్ను వంటివి పెంచడం ద్వారా ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు అని అన్నారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటము చేస్తూ ఉంటామని జనసేన కార్పొరేటర్లు ఈ సందర్భంగా అన్నారు.

## " ప్రజా సమస్యల పోరాటానికై జనంలోకి జనసేన " కార్యక్రమాన్ని ప్రారంభించిన ఒంగోలు జనసేన నాయకులు




ప్రకాశం ( జనస్వరం ) : జనసేన పార్టీ అధ్వర్యంలో " ప్రజా సమస్యల పోరాటానికై జనంలోకి జనసేన" అనే కార్యక్రమాన్ని ఒంగోలు జనసేన పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు నరహరి సాంబయ్య గారు పార్టీ జండాను ఆవిష్కరించి ప్రారంభించారు. తదుపరి జనసైనికులు అందరూ కలసి ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి 9వ డివిజన్లో గల ఇందిరమ్మ కాలని ఇంటింటికీ తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డివిజన్ ప్రధానంగా మురుగు నీరు నిల్వ సమస్య, కాలువల సమస్య, రోడ్డు లేక వర్షకాలంలో నడవడానికి పడుతున్న ఇబ్బందులు, నిర్ణీత సమయంలో రాని త్రాగునీటి సమస్య మరియు ప్రధానమైన శానిటేషన్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యలను ప్రభుత్వ అధికారుల మరియు స్థానిక నాయకుల దృష్టికి తీసుకొని వెళ్లినా ఇంతవరకు ఎటువంటి ప్రయోజనం లేదని ప్రజలు వాపోయారు. జనసేన పార్టీ తరుపున అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి సమస్యల పరిష్కారానికై పోరాడుతామని తెలపటం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లి రాజేష్, బందారు సురేష్, మణి, ఈదు పల్లిగిరి, చెరుకూరి ఫణి, నరేంద్ర, భూపతి రమేష్, బ్రహ్మ నాయుడు, నాని, సుధాకర్, కిషోర్ సుభాని, శంకర్, టంగుటూరి శ్రీనివాస్, అవినాష్, నాగరాజు, వీరమహిళలు ప్రమీల, కోమలి, రాయపాటి అరుణ, వాసుకి తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ కాలెండర్ లో గ్రూప్-1,2 జాబ్స్ ఎక్కడ?- జనసేన భగత్ సింగ్ విద్యార్థి విభాగం యస్ కే యు అధ్యక్షులు జయంత్ వర్ధన్



అనంతపురం ( జనస్వరం ) : రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ జగన్ మోహన్ రెడ్డి ఉద్యోగాల విప్లవం అంటూ విడుదల చేసిన జాబ్స్ కాలెండర్ లో లక్షల మంది నిరుద్యోగ యువతకు అన్యాయం చేస్తున్నారు అని యస్ కే యు , భగత్ సింగ్ విద్యార్థి విభాగం అధ్యక్షులు జయంత్ వర్ధన్ అన్నారు. 2019 నుండి నేటి వరకు 6,03,756 ఉద్యోగాలు ఇచ్చామని ప్రచారం చేసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం అందులో 2,59,565 వాలంటీర్స్ ఉద్యోగాలు కలిపారు. గతంలో వాలంటీర్ ఉద్యోగం కాదు స్వచ్ఛంద సేవ అని మీరే చెప్పారు అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వేల మంది ఆశలు పెట్టుకున్న ఏపీపీఎస్సీ గ్రూప్1, గ్రూప్2 కి కేవలం 36 ఉద్యోగాలు ఇవ్వడం ఏంటి అని ప్రశ్నిచారు. ప్రస్తుతం యువత చాలా మంది ఏపీపీఎస్సీ నుండి వచ్చే గ్రూప్1, గ్రూప్2 నోటిఫికేషన్లు కోసం ఎదురు చూస్తూ కోచింగ్ తీసుకుంటున్నారు అని ఇప్పుడు వారి పరిస్థితి ఏంటి అని అడిగారు. "నేతి బీరకాయలో నెయ్యి ఉండదు, జగనన్న జాబ్ క్యాలెండరు లో జాబ్స్ వుండవు! ఇదే వైఎస్సార్సీపీ ప్రభుత్వ ఉద్యోగాల విప్లవం యొక్క సూత్రం!" అని ఎద్దేవా చేశారు.

## అర్హులైన పేదలందరికి ఇళ్ళ నిర్మాణాలు కట్టించి ఇవ్వాలని ఏలూరు జనసేన నాయకుల డిమాండ్




పశ్చిమ గోదావరి ( జనస్వరం ) : ఏలూరు నియోజకవర్గంలో పేదలకు ఇస్తానన్నా జగనన్న గృహ కల్పనా పథకంలో ఇళ్ల నిర్మాణం వెంటనే చేసి అర్హులైన పేదలకు ఇవ్వాలని మరియు ఆయా ప్రదేశాల్లో ఉన్న రోడ్లు, డ్రైన్లు, కరెంటు సదుపాయాలుకల్పించాలనిజనసేనపార్టీఏలూరు ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. అలాగే కరోనా కష్టకాలంలో పేదలపై మరింత భారం మోపడానికి రాష్ట్ర ప్రభుత్వం రూపంలో ఆర్థిక భారాన్ని వేయడానికి చూస్తున్నారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు డిమాండ్ చేశారు.

### రైతులను వైసీపీ ప్రభుత్వం నిలువునా ముంచేస్తోంది

( మొదటి పేజీ తరువాయి )

రోజులు వారాలు అయ్యాయి... వారాలు నెలలు అవుతున్నాయి. రైతులకు మాత్రం ధాన్యం డబ్బులు మాత్రం అందటం లేదు. మాట మార్చడం... మడమ తిప్పడం అంటే ఏమిటో ముఖ్యమంత్రి, మంత్రులు చేతల్లో చూపిస్తున్నారు. రైతులను వైసీపీ ప్రభుత్వం దళారుల కంటే దారుణంగా మోసం చేస్తోంది. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం దివాళాకోరుతనం బయటపడుతుందనే వెబ్ సైట్ నుంచి వివరాలు తొలగించారు. జగన్ రెడ్డి గారు తీసుకొస్తాను అన్న రాజన్న రాజ్యం ఇదేనా? రైతుల కంట నీరు పెట్టించడమే వీళ్ళ విధానమా? ధాన్యం కొనుగోలు పాలసీలో ఎన్ని రోజుల్లో డబ్బులు చెల్లించాలి అనే అంశాన్ని ఎందుకు తొలగించారు?

గతంలో ఏ గ్రామంలో ఏ రైతు నుంచి ఎంత ధాన్యం కొన్నారో... రైతులకు ప్రభుత్వం ఎంత బకాయి ఉందో పౌర సరఫరాల శాఖ వెబ్ సైట్లో వెల్లడించేది. ఈ రబీ సీజన్ నుంచి వెబ్ సైట్లో వివరాలు ఎందుకు తొలగించారో రైతాంగానికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. పొరుగున ఉన్న తెలంగాణ రాష్ట్రంలో మాత్రం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు, డబ్బులు చెల్లించడంలో పారదర్శకత పాటిస్తోంది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మాత్రం ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకత లేకుండా గూడుపుఠాణీలా నడిపిస్తోంది. రైతులు వర్షాకాలం మొదలవగానే తొలకరికి సిద్ధమై ఆనందంగా కొత్త పంటలకు అంకురార్పణ చేస్తారు. ప్రభుత్వం రబీ ధాన్యం డబ్బులు ఇవ్వకపోవడంతో రైతాంగానికి దిక్కు తోచడం లేదు. విత్తనాలకు, ఎరువులకు అప్పులు చేయడానికి ఎన్నో తిప్పలుపడుతున్నారు. తొలకరిని ఆనందంగా చేసుకోవాల్సిన రైతులను క్షోభకు గురి చేస్తున్నారు. తుఫాను వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం సక్రమంగా ఇవ్వలేదు. కొన్న ధాన్యానికి సకాలంలో సొమ్ములు చెల్లించలేదు. రైతుల క్షేమాన్ని ఈ పాలకులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. రైతులకు బకాయిల చెల్లింపుపై ముఖ్యమంత్రి ఎందుకు సమీక్షించడం లేదో జవాబు చెప్పాలి. వరి పంట వేసే రైతులకు తక్షణమే బకాయి సొమ్మును చెల్లించని పక్షంలో పాలకులు కర్షక లోకం ఆగ్రహానికి గురి కాక తప్పదు.

## ఆస్తిపన్ను,యూజర్ చార్జీలు, వెంటనే రద్దు చెయ్యాలి అని జనసేన కార్పొరేటర్లు ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద నిరసన



విశాఖపట్నం ( జనస్వరం ) : పట్టణ ప్రాంతాల్లో ఆస్తి పన్నుల పెంపు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. పన్నుల భారం తప్పించండి అని డిమాండ్ చేస్తూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. జనసేన కార్పొరేటర్లు పీతల మూర్తి యాదవ్, దల్లి గోవింద్ రెడ్డి, బీశెట్టి వసంత లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో జనసేన పార్టీ PAC సభ్యులు కోన తాతారావు, సుందరపు విజయకుమార్, ఉషా కిరణ్ పసుపులేటి, Dr. సందీప్ పంచకర్ల, గోపికృష్ణ GK ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలువ ఆధారిత పన్నుల పెంపు కోసం ఉద్దేశించిన ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 198 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు పలు హామీలు ఇచ్చి స్థానిక ఎన్నికలు అవ్వగానే వైకాపా నిజస్వరూపం బయట పెట్టుకుందని ఆరోపించారు. రాజకీయాలను పక్కన పెట్టి వైకాపా కార్పొరేటర్లు కూడా ఇంటి పన్నుల పెంపు, యూజర్ ఛార్జీలు విధింపు పై పోరాడాలని పిలుపునిచ్చారు. కరోనాతో జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో పన్నులు తగ్గించి ఊరటనివ్వాల్సింది పోయి ఇలా దొంగ దెబ్బ తీయాలని ప్రభుత్వం ప్రయత్నం చేయడం దారుణం అని వాపోయారు. 58 మంది కార్పొరేటర్లను గెలిపించినందుకు వైసీపీ నాయకత్వం విశాఖ పరాజయాలకు పన్నుల భారాన్ని కానుకగా ఇస్తోందని ఎద్దేవా చేశారు. అద్దె బట్టి పన్ను విధానం మాని మార్కెట్ విలువ ప్రకారం పన్ను వెయ్యాలని డిమాండ్ చేశారు. జీవీఎంసీ కౌన్సిల్ అంటే కనీస గౌరవం లేకుండా కార్పొరేటర్లను ఉత్సవ విగ్రహాలుగా మార్చేస్తున్న వైసీపీ ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన ఆస్తి పన్ను,యూజర్ చార్జీలు వెంటనే రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. లేదంటే జనసేన ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## అర్హత ఉండి పథకాలు పొందని లబ్ధిదారులకు అండగా నెల్లూరు జనసేన నాయకులు



నెల్లూరు ( జనస్వరం ) : ఇచ్చిన హామీలలో భాగంగా పథకాలు నెరవేర్చలేని YSRCP ప్రభుత్వం హామీలు పొందే నిజమైన లబ్ధిదారులని ఏరివేసి పథకాలు రాకుండా చెయ్యడానికి కుట్రలు పన్నుతుంది. ఈ క్రమంలో భాగంగా కోవూరు నియోజకవర్గం పరిధిలోని బుచ్చిరెడ్డిపాలేం మండలం వడ్డిపాలెం గ్రామంలో నివసించే ఒక నిరుపేద కుటుంబానికి కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చింది అనే నెపంతో పథకాలను తీసేసి ప్రజలను ఇబ్బందిపెట్టే పరిస్థితుల్లో ఉన్న క్రమంలో బాధితులకు అండగా జనసేనపార్టీ నిలబడింది. జనసేనపార్టీ నెల్లూరు జిల్లా సీనియర్ నాయకులు శ్రీ P.టోనీబాబు గారు బాధితుల తరుపున ఈరోజు నెల్లూరు జిల్లా కలెక్టర్ గారికి, మరియు జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ గారికి ఆ నిరుపేద కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని వివరించారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ గారు ఈ విషయంపై విచారణ జరిపి ఒక రెండు, మూడు రోజుల్లో బాధితుడికి న్యాయం చేస్తామని చెప్పడం జరిగింది.

## దివ్యాంగుల కరెంటు బిల్లులు లేకుండా జీవోను వెంటనే తీసుకురావాలి జనసేన పార్టీ దివ్యాంగుల జన సైనికుడు గోగన ఆదిశేషు



గుంటూరు ( జనస్వరం ) : పీవీ పాలెం మండలం పీవీ పాలెం గ్రామంలో దివ్యాంగుల కరెంటు బిల్లులు లేకుండా జీవోను వెంటనే తీసుకురావాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు గారు డిమాండ్ చెయ్యడం జరిగింది. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నివసిస్తున్న నిరుపేద దివ్యాంగుల అందరికీ కరెంటు బిల్లు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం జీవోనే వెంటనే తీసుకురావాలి. రాష్ట్రంలోని ప్రతి దివ్యాంగుడుకి రెండు సెంట్లు ఇల్లు స్థలం ఇచ్చి, ప్రభుత్వమే ఇల్లు కట్టించాలని జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు గారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దివ్యాంగుల మండల నాయకులు కేసని కోటేశ్వరరావు, దుండు పవన్ కుమార్, బలగాని కోటయ్య, ఎర్రగడ్డ వెంకటేశ్వరమ్మ, వెంకటరామయ్య, మన్యం భూలక్ష్మి, మన్నెగూడ ఆది, సుబ్బారావు, జనసైనికులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు వ్యాఖ్యలు అర్ధరహితమన్న జనసేన నాయకులు కొమ్మిశెట్టి వెంకట సాంబ శివరావు



గుంటూరు ( జనస్వరం ) : సత్తెనపల్లి మున్సిపాలిటీ స్థానిక శాసనసభ్యులు అంబటి రాంబాబు గారు చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరమని, అర్ధరహితమైనవని నియోజకవర్గ జనసేన నాయకులు, ప్రముఖ న్యాయవాది కొమ్మిశెట్టి వెంకట సాంబ శివరావుగారు అన్నారు. ఆయన మాట్లాడుతూ అంబటి ఓ ప్రైవేటు ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సత్తెనపల్లిని అభివృద్ధి చేయటానికి అది "ఒక పల్లెటూరు కాదు.. ఒక పట్టణం కాదు"అని వ్యాఖ్యలు చేయటమే కాకుండా అవమానకరంగా మాట్లాడటం చూస్తుంటే అవగాహన లేమిగా కనిపిస్తోందని విమర్శించారు. ఈ పట్టణాన్ని పల్లెటూరుతో పోల్చిన అంబటిని ఈ నియోజకవర్గ ప్రజలు ఎలా ఎన్నుకున్నారో వారికే తెలియాలని ఆయనన్నారు. సత్తెనపల్లి గ్రామ పంచాయతీగా వున్నప్పుడే శాతవాహన నూలు మిల్లుపరిశ్రమలు బస్ స్టేషన్ తదితర సంస్థలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. అనాటి శాసనసభ్యురాలు నన్నపనేని రాజకుమారి ఈ గ్రామాన్ని మున్సిపాలిటీ చేయించారని, అనంతరం ఎన్నోఅభివృద్ధి కార్యక్రమాలు జరిగి నేడు జిల్లాలోనే ఒక ప్రత్యేకతను చాటుకున్న ఈ పట్టణంపై ఎమ్మెల్యే అంబటి చేసిన వ్యాఖ్యలు సరికావన్నారు.

## కరోనా బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించిన రాజోలు నియోజకవర్గం జనసైనికులు



తూర్పు గోదావరి ( జనస్వరం ) : రాజోలు నియోజకవర్గం చింతలపల్లి గ్రామంలో ఇంటి పల్లి ఆనందరాజు ఆధ్వర్యంలో కోవిడ్ మృత్యువాత పడ్డ కుటుంబాలను పరామర్శించి, జనసైనికులు సహకారంతో 28 రకాలనిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగింది. మరియు జనసైనికులు కొంతమంది కోవిడ్ వచ్చి హాస్పిటల్లో ఉండి మృత్యువుతో పోరాడి డిశ్చార్జ్ అయిన వారికి కూడా నిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగింది.

## కోవిడ్ బారిన పడిన కిడ్నీ వ్యాధిగ్రస్తుడి కుటుంబానికి జనసేన సాయం



తూర్పు గోదావరి ( జనస్వరం ) : రాజోలు నియోజకవర్గం పరిధిలోని శివకోడు గ్రామంలో శ్రీ కడలి శీనుబాబు అనే వ్యక్తి కిడ్నీలు పాడవడంతో 11 సంవత్సరాల నుంచి చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యుల సహకారంతో అతను నెట్టుకొస్తున్న పరిస్థితి. ఇటీవల ఆ కుటుంబ సభ్యులు మొత్తం కోవిడ్ మహమ్మారి బారిన పడ్డారు. విషయం తెలుసుకున్న జనసేన నాయకులు శ్రీ ఇంటిపల్లి ఆనందరాజు స్థానిక జనసైనికుల సాయంతో 28 రకాల నిత్యవసరాలు ఆ కుటుంబానికి సమకూర్చారు.

## ముఖ్యమంత్రి గారు మాట తప్పారు.. మడం తిప్పారు.. నిరుద్యోగుల పొట్ట కొట్టారు : విజయనగరం జనసేన నాయకులు



విజయనగరం ( జనస్వరం ) : రాష్ట్ర ప్రభుత్వం ఈమధ్యనే నిరుద్యోగుల కోసం రిలీజ్ చేసిన జాబ్ క్యాలెండర్ ను రద్దు చేయాలని కలక్టరేట్ జంక్షన్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్షను చేపట్టారు. ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు లక్షల్లో ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఆ మాట మరిచారని జనసేనపార్టీ సీనియర్ నాయకులు శ్రీ ఆదాడ మోహనరావు ఆరోపించారు. ముఖ్యమంత్రి విడుదల చేసిన జాబ్ కేలండర్ ను నిరసిస్తూ కలక్టరేట్ దగ్గర చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కోటికి పైగా నిరుద్యోగులు ఉంటే ప్రభుత్వం మాత్రం వందల్లో కూడా ఉద్యోగాలను భర్తీ చేయలేకపోయిందని విమర్శించారు. ఆయన అధికారంలోకి వస్తే ఏటా లక్షల్లో ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పిన జగన్ రెడ్డి ఈరోజు ఆ మాట దాటవేస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి ఆదాయ వనరులను కల్పించకుండా సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టేస్తూ ఆ భారాన్ని మళ్ళీ పన్నుల పేరుతో ప్రజలపై భారం మోపుతున్నారని అన్నారు. మరో జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న ఉద్యోగస్తులకే జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందని, రిటైర్డ్ ఉద్యోగస్తులకు ఎన్నో సంవత్సరాల బకాయిలు కూడా ఇప్పటికీ చెల్లించలేని పరిస్థితుల్లో ప్రస్తుత ప్రభుత్వం ఉందని, అలాంటప్పుడు లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ప్రజలకుమోసం చేస్తున్నారని విమర్శించారు. అలాగే రిలీజ్ చేసిన జాబ్ కేలండర్ రద్దు చేసి, ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాలను యువతకు ఇచ్చి మాట నిలబెట్టుకొకపోతే ప్రజలు వచ్చే ఎన్నికల్లో ఓటుతో మీకు బుద్ది చెప్తారని హితవు పలికారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఝాన్సీ వీరమహిళ శ్రీమతి తుమ్మి లక్ష్మీరాజ్ , జనసేన పార్టీ నాయకులు రవిరాజ్ చౌదరి గారు, బూర్లీ వాసు గారు, డోల రాజేంద్ర ప్రసాద్ గారు, భాస్కర్ గారు, జొయ్ గారు, అడబాల వెంకటేష్ గారు తదితరులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## దేవరదిబ్బకు తాగునీరు అందించాలని స్థానిక జనసేన నాయకుల డిమాండ్



నెల్లూరు ( జనస్వరం ) : పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గం, ముత్తుకూరు మండల పరిధిలోని దేవరదిబ్బ గ్రామంలో 200కు పైగా గిరిజన కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఆ గ్రామానికి ఆనుకుని ఉన్న భూముల్లో స్థానిక పవర్ ప్లాంట్ యాజమాన్యం యాష్ పాండ్ నిర్మించింది. అప్పట్లో బూడిద వల్ల సమస్యలు తెలెత్తకుండా వేరే ప్రాంతంలో ఇళ్లు నిర్మించి ఇస్తామని దేవరదిబ్బ గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఇళ్ల సంగతి అటుంచితే పవర్ ప్లాంట్ విడుదల చేసే బూడిదతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం వారికి తాగునీరు కూడా అందుబాటులోలేనిపరిస్థితి. స్థానికజనసేన నాయకులు శ్రీ బొబ్బేపల్లి సురేష్ బాబు పర్యటన సందర్భంగా గ్రామస్థులు తమ సమస్యలను వెళ్లబోసుకున్నారు. అధికార పార్టీ మద్దతుతో గెలుపొందిన గ్రామ సర్పంచ్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లగావారినుంచిస్పందనకరువయ్యింది. దీంతో తక్షణం వారికి ట్యాంకర్లతో మంచినీటి సరఫరాకు ఏర్పాటు చేయడంతో పాటు సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువస్తామని శ్రీ సురేష్ బాబు హామీ ఇచ్చారు.

## వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగుల క్యాలెండర్ పై నిరసన తెలిపిన పత్తికొండ జనసేన నాయకులు



కర్నూలు ( జనస్వరం ) : పత్తికొండలో నాలుగు స్తంభాల గుడి దగ్గర జనసేన పార్టీ నియోజకవర్గ నాయకుడు C రాజశేఖర్ గారి ఆధ్వర్యంలో ఉద్యోగుల క్యాలెండర్ పై నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. జనసేన పార్టీ నియోజకవర్గ నాయకుడు C రాజశేఖర్ మాట్లాడుతూ 18 తారీకున వైసీపీ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం జరిగింది. జాబ్ క్యాలెండర్ లో జాబులు లేవు. కేవలం క్యాలెండర్ మాత్రమే కనిపిస్తుంది అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 30 లక్షల పైగా నిరుద్యోగులు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 10146 జాబులు ఉన్నాయని ప్రకటించడం చాలా దుర్మార్గం అని అన్నారు. రోజు రోజుకు నిరుద్యోగ యువత పెరుగుతున్నప్పటికీ ఉద్యోగ అవకాశాలు మాత్రం కల్పించడం లేదన్నారు. నాడు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబునాయుడు ప్రతిపక్ష హోదాలో ఉంటూ ఇంటింటికి జాబ్ ఇస్తానని చెప్పి మోసం చేసిన ఘనత చంద్రబాబు నాయుడు గారిది. టిడిపి హయాంలో ప్రతిపక్ష హోదాలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి గారు నిరుద్యోగులకు ఉద్యోగం కావాలంటే జగనన్న ప్రభుత్వం రావాలని పదే పదే సభలలోను, కార్యక్రమంలోను నిరుద్యోగ యువతని టార్గెట్ చేసుకొని చెప్పడం జరిగింది. ఈరోజు నిరుద్యోగ యువత ఓట్లతో అధికారంలోకి వచ్చిన ఈ వైసీపీ ప్రభుత్వం జగన్ మోహన్ రెడ్డి గారు ఈరోజు నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేకుండా చేస్తున్నారు. ఒకసారి నిరుద్యోగ యువత కన్నెర్ర చేస్తే వైసీపీ ప్రభుత్వం కుప్పకూలిపోతుంది అనే విషయం జగన్ మోహన్ రెడ్డి గారు గ్రహించాలని ఇప్పటికైనా ఇంతకు ముందు వదిలిన జాబ్ క్యాలెండర్ ను వెంటనే రద్దు చేయాలని జగన్ మోహన్ రెడ్డి గారు ఆయన మంత్రివర్గం మరొకసారి భేటీ అయి నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకొని, సరైన ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ వదలాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు ఇస్మాయిల్, అనిల్ , ఆంజనేయులు, నూర్ భాషా, అజయ్ కుమార్, రాజు, అశోక్ కుమార్, చాంద్ భాషా, జయరాముడు, రవికుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన జనసైనికుడికి 81,000 వేల రూపాయలు ఆర్థిక సాయం



పశ్చిమ గోదావరి ( జనస్వరం ) : తణుకు నియోజకవర్గం, తణుకు మండలం పైడిపర్రు గ్రామానికి చెందిన జన సైనికుడు అడ్డాల శ్రీహరి గారు ఇటీవల యాక్సిడెంట్ కు గురికావడం జరిగింది. అతనికి ప్రవాస జనసేన సింగపూర్ మరియు యర్రంశెట్టి మణికంఠ వారి ఫ్రెండ్స్ సహకారంతో 81,000/- వేల రూపాయలు ఆర్థిక సాయం తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జ్ శ్రీ విడివాడ రామచంద్రరావుగారు చేతులు మీదుగా అందించడం జరిగింది. కరోనా కష్టకాలంలో పెద్దలు, ఇతర ఫౌండషన్స్ వారు ఈ కుటుంబానికి ఆర్థిక సాయం చేసి తమ దాతృత్వాన్ని చాటుకోవాలని, నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. ఆర్థిక సహాయం అందించిన సింగపూర్ జనసైనికులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మారిశెట్టి మురళి, కొత్తపల్లి శ్రీనివాస్ మరియు పోలిశెట్టి వాసు, బెజవాడ సూరి, పంతం నానాజీ, ఆకేటి కాశి, చిక్కాల వేణు, తులసి మరియు తణుకు, పైడిపర్రు జన సైనికులు పాల్గొన్నారు.

## ఆనందయ్య మందు పేదలకు అందించాలి : నెల్లూరు జిల్లా జనసేన పార్టీ నాయకులు



నెల్లూరు ( జనస్వరం ) : బొణిగి ఆనందయ్య గారు తయారుచేసే కరోనా ఆయుర్వేద మందు జిల్లాలోని పేదవారికి అందడం లేదని, నెల్లూరు జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకుడు పి టోనీ బాబు గారు నగరంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంవద్దనిరసనకార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా టోనీ బాబు మాట్లాడుతూ ఆనందయ్య తయారుచేసే కరోనా ఆయుర్వేద మందు జిల్లాలోని పేదలకు అందేవిధంగా జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఆనందయ్య మందు పంపిణీ చేసే వారు కానీ పారదర్శకంగా ఆ మందు వాడాలనుకునే వారి వివరాలు తీసుకుని పంపిణీ చేయాలి. కోవిషీల్డ్, కోవాక్జిన్ వంటి వాక్సిన్లు తీసుకునే వారి వివరాలను ఆధార్, మొబైల్ డేటా ఎలా తీసుకుంటున్నారో అదే విధంగా వివరాలు సేకరించి ఎవరి ద్వారా పేషంట్ కి ఆనందయ్య మందు పంపిణీ అయింది అనే వివరాలు కూడా నమోదు చేయాలి. బ్లాక్ మార్కెట్ కూడా ఆపేలా ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో షానవాజ్, సుబ్బు, చంద్ర, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## గరుడ వారధి పొడిగింపులో మీ వాటా ఎంత? అని వైసీపీని ప్రశ్నించిన తిరుపతి జనసేన నాయకులు



చిత్తూరు ( జనస్వరం ) : గత నిర్ణయం ప్రకారం గరుడ వారధిని, శ్రీవారి నిధులను స్వాహా చేయకుండా అనుకున్న ప్రకారం పూర్తి చేయాలని అలాగే కపిలతీర్థం నుండి అలిపిరి వరకు రెండవ దశ వైసిపి వాళ్ళ వాటా కోసం గరుడను పొడిగింపు కోసం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని దీని వలన కపిలతీర్థం స్వామివారి బ్రహ్మోత్సవాల ఊరేగింపుకు అరిష్టం జరుగుతుందన్నారు. తిరుమల తిరుపతి ప్రకృతి, సాంప్రదాయాలు, వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ గరుడ వారధి కొత్తగా చేపట్టబోతున్న ఫ్లై ఓవర్ నిర్ణయాలను టీటీడి మరొక్కసారి పునరాలోచించుకోవాలని తిరుపతి జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు. వీరు మాట్లాడుతూ 674 కోట్ల గరుడ బడ్జెట్లో టీటీడీ నిధులు 65% ( స్మార్ట్ సిటీ )కేంద్రం నిధులు 35 శాతమని వీటితో మొదటి దశ గరుడ వారధి ప్రాజెక్టును 100% పూర్తిచేసి పాలకులు నీతిమంతులని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

## జనసైనికుల మీద కక్ష్యపూరిత కేసులు పెట్టి వేధిస్తున్న వైసీపీ ప్రభుత్వం : జనసేన పార్టీ లీగల్ సెల్ సభ్యులు ఆకుల రమేష్



న్యూస్ ( జనస్వరం ) : వివరాల్లోకి వెళితే జనసేన పార్టీ అధ్యక్షుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారు మూడు సంవత్సరాల విరామం తరువాత నటించిన వకీల్ సాబ్ సినిమా ఏప్రిల్ 9వ తారీఖు విడుదల అయిన విషయం తెలిసిందే. కాకపోతే నిడదవోలు థియేటర్ యాజమాన్యం మరియు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు సినిమా 8వ తారీఖు బెనిఫిట్ షో వేస్తామని ఫ్యాన్స్ ని ఛీటింగ్ చేసి ఒక టికెట్ కు 1000/- వసూలు చేసి ఆ రోజు సినిమా ప్రదర్శించలేదు. అదేమని అడుగగా సినిమా ప్రదర్శనకు పర్మిషన్ లేదన్నారు. సరే టిక్కెట్ డబ్బులు వెనకకు ఇవ్వమంటే ఇవ్వలేదు సరికదా ఫ్యాన్స్ ని కొట్టి చంపుతామని బెదిరించటంతో వారు ఈ అన్యాయాన్ని ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు గారికి చెప్పుకుందామని ఆయన ఇంటికి వెళ్ళిన పాపానికి, తనకు ఎలక్షన్స్ సపోర్టు చేయలేదని, జనసేన కార్యకర్తలను, అలాగే లోకల్ బాడీ ఎలక్షన్స్ లో జనసేన పార్టీకి పని చేసిన 16 మంది పై అనేకానేక సెక్షన్ లు పెట్టి వారిని ఇపుడు పోలీస్ స్టేషన్ కి రమ్మని వేధించటం సరికాదని జపసేనపార్టీ లీగల్ సెల్ సభ్యులు అనుకుల రమేష్ అన్నారు. ఇది అధికార పక్షం కక్ష పూరితంగా జనసేన పార్టీ నాయకులు భయభ్రాంతులకు గురిచేయడానికి పెట్టిన కేసు అని, ఇటువంటి అక్రమ కేసులకు జనసేన పార్టీ నాయకులు భయపడరని ఎంతటి న్యాయ పోరాటానికైనా మేం నిలబడతామని ఆయన అన్నారు. బీజేపీ ముఖ్య నాయకులు రంగా మధుసూదన్ రావు గారు మాట్లాడుతూ ఈ విధంగా అన్యాయం గా కేసులు పెట్టడం సరికాదని ఇది టీ కప్పు లో తుఫాను లాంటిదని అలాగే చిన్న విషయాన్ని పెద్దది చేయకుండా ఉండాలని, జనసేన పార్టీ నాయకులు పై పెట్టిన కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లికార్జున్, జనసేన నాయకులు పిప్పర రవి, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తొలగించిన వాలంటీర్ కు అండగా జనసేన నాయకులు



నెల్లూరు ( జనస్వరం ) : ఆత్మకూరు నియోజకవర్గం, చేజర్ల మండలంలోని మాముడూరు గ్రామ పంచాయితీలో ఒక మహిళా వాలంటరీని నిష్కారణంగా తొలగించడం జరిగింది. ఆమెకు మద్దతుగా ఆత్మకూరు నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ గారి ఆదేశాల మేరకు చేజర్ల మండల ఇంచార్జ్ బండి అనిల్ రాయల్ ఆధ్వర్యంలో మిత్ర పక్షమైన బీజేపీ మద్దతుతో రిలే దీక్ష చేపట్టడం జరిగింది. ఈ రిలే దీక్షకు అఖిల పక్షాలు కూడా మద్దతు ఇవ్వడం జరిగింది. వైసీపీ ప్రభుత్వ నాయకులకు అనుకూలంగా పని చేసే వాలంటీర్లను అనుకూలంగా మలుచుకుంటున్నారని, లేదంటే వేధింపులకు గురి చేసి వారిని నిష్కారణంగా తొలగిస్తున్నారని అన్నారు. ఎక్కడ అన్యాయం, కష్టం ఉంటే అక్కడ జనసేన పార్టీ న్యాయం కోసం పోరాడటానికి ముందు ఉంటుందని జనసేన నాయకులు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, జనసైనికులు, అఖిల పక్ష సభ్యులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యులను అభినందించిన రాజంపేట జనసేన నాయకులు రామ శ్రీనివాసులు



కడప ( జనస్వరం ) : రాజంపేట నియోజకవర్గంలోని సుండుపల్లి మండలంలో ఆయుర్వేద వైద్యులు నాగేశ్వరరావు, రమణ, నాగలేసులు చేపట్టిన ఆయుర్వేద మందు పంపిణీ కార్యక్రమంలో జనసేన నాయకులు రామశ్రీనివాసులు గారు మాట్లాడుతూ పూర్వకాలంలో ఆయుర్వేదిక్ మందులు ఎంతో విలువైనవని ఈ మందులను మన పూర్వీకులు వాడేవారని ఆకులు, అలములు తో వైద్యం చేసే వారని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో యువకులు ఆయుర్వేద వైద్యం చెయ్యడం చాలా మంచిదని ఆయుర్వేద మందులు వాడాలని వారు పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ ఈ కరోనా సమయంలో ఆయుర్వేద మందులు వాడాలన్నారు. అనంతరం ఇమ్యూనిటీ బూస్టర్ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## కార్వేటి నగరం మండల కేంద్రంలో ఉన్న కోవిడ్ కేంద్రాన్ని సందర్శించిన జనసేన పార్టీ ఇంఛార్జ్ యుగంధర్ పొన్న



చిత్తూరు ( జనస్వరం ) : గంగాధర నెల్లూరు నియోజకవర్గం, కార్వేటి నగరం మండల కేంద్రంలో ఉన్న కోవిడ్ కేంద్రాన్ని జనసేన పార్టీ ఇంఛార్జ్, రాయల దక్షిణ కోస్తా జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు యుగంధర్ పొన్న గారు సందర్శించారు. పాజిటివ్ బాధితులను పరామర్శించారు. అక్కడి ఏర్పాటు చేసిన వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ కోవిడ్ నుంచి డిశ్చార్జ్ అయిన తరువాత ఆ బెడ్లను శానిటైజేషన్ చేయకుండా, అలాగే కొత్త వారిని అడ్మిట్ చేసుకుంటున్నారని, క్లీనింగ్ సరిగా లేదని వాపోయారు. డ్యూటీ డాక్టర్, నర్సులను వారి ఆరోగ్య పరిస్థితులను, వారికీ అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది వివరాలు అడుగుతూ వారికీ ఎదురైనా ఇబ్బందులను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ క్లీనింగ్ విషయంలో జాగ్రత్త వహించాలని, తరచూ కరోనా రోగులతో అప్పుడప్పుడు మాట్లాడుతు, వారిలో ధైర్యాన్ని నింపాల్సిన అవసరం ఉందని, ఆహారం అందిచడంలో క్వాలిటీని తప్పకూడదని అధికారులకు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కేంద్రంలో నడుస్తున్న అన్నీ సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి శోభన్ బాబు, నియోజకవర్గం కోఆర్డినేటర్ రాఘవ, జనసేన నాయకులు శివ, మహేష్, స్థానిక కేంద్ర సిబ్బంది మరియు తదితురులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న జంగం శంకరయ్య కుటుంబానికి జనసేన ఎన్నారై సేవాసమితి తరుపున 10,000 ఆర్థిక సహాయం



చిత్తూరు ( జనస్వరం ) : కువైట్ లో ఉద్యోగం చేస్తున్న రామచంద్ర నాయక్ గారి పుట్టినరోజు సందర్భంగా జనసేన ఎన్నారై సేవాసమితి వారు పంపిన పది వేల రూపాయల ఆర్థిక సహాయం తిరుపతిలోని జంగం శంకరయ్య వారికి అందజేయడం జరిగింది. తిరుపతి జనసేన నాయకులు మాట్లాడుతూ జనసైనికులకు ఏం కష్టం వచ్చినా జనసేన పార్టీ అండగా ఉంటుందని అన్నారు. పవన్ కళ్యాణ్ గారు ఇచ్చిన స్ఫూర్తితో జనసేవ కార్యక్రమాలను చేస్తున్న రామచంద్ర నాయక్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. వృత్తి రీత్యా విదేశాలలో పని చేస్తున్న జనసేన పార్టీ కోసం నిరంతరం ఆలోచిస్తున్న జనసేన నాయకుల్లో రామచంద్ర నాయక్ గారు ఒకరని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా జనసేన పార్టీ కోసం ఎంతో సేవ చేశారని, జనసైనికులను ఆదుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సి.కృష్ణయ్య, పోట్లూరి ఆనంద్, మధు, దొరబాబు, ఎస్ మునిష్ జన సైనికులు పాల్గొనడం జరిగింది.


జన స్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

/ 9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl